## కుప్పిలి పద్మ

# నెమలీకలు పూసే కాలం



కవిత్వం

**NEMALEEKALU POOSE KAALAM...** poetry by **KUPPILI PADMA**

First publication: 14 October 2017.

Copies 1000.

© Kuppili Padma.

Publishers: **MUKTA PUBLICATIONS.**

Cover Photo **SUMAVARSHA KUPPILI** Illustrations **LAXMAN AELAY.** Cover Design **VADREVU CHINA VEERABHADRUDU** Inner Photos **KUPPILI PADMA**

Composed and designed at **AKSHARA CREATORS**.
Cover Page Printed at **PRAGATHI ART PRINTERS**
Printed at **CHARITHA IMPRESSIONS**

Copies available at **KUPPILI PADMA,** 201, Vijayalaxmi Apartments, Methodist Colony, Begumpet, Hyderabad-500016.

**VISALANDHRA PUBLISHING HOUSE,** Vijayawada and branches in Andhra Pradesh. **NAVACHETANA PUBLISHING HOUSE,** Hyderabad and branches in Telangana; **ANEKA,** Vijayawada. **NOVADAYA BOOK HOUSE,** Kachiguda, Hyderabad. Ph.:040-24652387

e book: **www.kinige.com.**

**₹ 100. $10**

kuppilipadma@gmail.com
kuppilipadma@yahoo.com
www.kuppilipadma.com

# నెమలీకలు...


| | | | |
|---|---|---|---|
| | తూలికా జ్ఞాపకాలు | | |
| | – కాశీభట్ల వేణుగోపాల్ | ... | 10 |
| | అత్తరువుల సెలయేరు | | |
| | – డా॥ మైథిలి అబ్బరాజు | ... | 13 |
| | రవ్వంత పుప్పొడి పరిమళం | | |
| | – రాజారామ్ తూముచర్ల | ... | 19 |
| 1. | అరణ్యం | ... | 27 |
| 2. | యెదురు చూసే యువతి | ... | 28 |
| 3. | రుతువు మనసు | ... | 29 |
| 4. | నీలపుచొక్కా అబ్బాయి | ... | 30 |
| 5. | నువ్వే చెప్పావ్ | ... | 32 |
| 6. | నువ్వూ వానా నేనూ | ... | 33 |
| 7. | యేం చేస్తుంటావ్ | ... | 34 |
| 8. | పూల దుప్పటి | ... | 36 |
| 9. | వలనొక్కటి నివ్వు | ... | 37 |
| 10. | యింపోజిషన్ | ... | 38 |
| 11. | ఆంతర్యం | ... | 39 |
| 12. | మళ్లీ మనకోసం... | ... | 40 |
| 13. | వసంతమెక్కడిది!!! | ... | 42 |
| 14. | తరం నిరంతరం | ... | 43 |
| 15. | యెన్ని సాయంత్రాలని పొదిగినా... | ... | 44 |
| 16. | వర్షోదయం | ... | 46 |
| 17. | పాటనై... నవ్వునై... ఆకాంక్షనై | ... | 47 |
| 18. | వూదా వల | ... | 48 |
| 19. | బహిరంగ రహస్యం | ... | 49 |
| 20. | పునరావృత దృశ్యాలు | ... | 50 |
| 21. | మాఘ పౌర్ణమి | ... | 52 |
| 22. | ప్రేమ సంబంధంలో... | ... | 53 |
| 23. | రాత్రికి రాత్రి | ... | 54 |
| 24. | చుంబన హారం | ... | 55 |
| 25. | నిరీక్షణ వొకవైపే... | ... | 58 |

| | | | |
|---|---|---|---|
| 26. | ప్రేమ ఆనవాలు | ... | 60 |
| 27. | పరస్పరం | ... | 62 |
| 28. | ఆవల... | ... | 63 |
| 29. | తెలియదు | ... | 64 |
| 30. | చెప్పుకోండి... | ... | 65 |
| 31. | వొక రోజంటే... | ... | 66 |
| 32. | సంతోషం | ... | 67 |
| 33. | వానాకాలం పిట్టలు | ... | 68 |
| 34. | రా... | ... | 69 |
| 35. | నువ్వూ నేనూ | ... | 72 |
| 36. | వద్దొద్దు | ... | 73 |
| 37. | తొలి కోయిల పాట | ... | 74 |
| 38. | అపరిమితం | ... | 75 |
| 39. | మారాకు | ... | 76 |
| 40. | రాజుకొనే యెదురుచూపు | ... | 77 |
| 41. | చెరొక దారి | ... | 79 |
| 42. | విరిసి చెదిరే వేళ | ... | 81 |
| 43. | సదా నీతో... | ... | 82 |
| 44. | కుదర్దు | ... | 83 |
| 45. | ఆనందం | ... | 84 |
| 46. | నిజమైన ప్రేమంటే | ... | 85 |
| 47. | మనసు తలుపు | ... | 87 |
| 48. | నిరీక్షణ | ... | 88 |
| 49. | కుతూహల వనం | ... | 90 |
| 50. | యవ్వనమెక్కడిది | ... | 92 |
| 51. | తేనె స్వప్నాలు | ... | 93 |
| 52. | పూల వేటగత్తెలు | ... | 94 |
| 53. | శత సహస్ర దీపాలు | ... | 97 |
| 54. | మా మల్లి మహా పొదుపరి | ... | 98 |
| 55. | యిద్దరు | ... | 100 |
| 56. | సెల్ఫీ | ... | 103 |
| 57. | వెలుగు కళ్లు | ... | 107 |
| 58. | జ్ఞాపకమొక పండుగ | ... | 110 |
| 59. | వాన కురిసిన రోజు | ... | 112 |



# రుతువు మనసు

రుతువు వెంట రుతువు
మనసు వెంట మనసు

ప్రతి రుతువు
వేలవేల మొగ్గలేస్తుంది
ఫలవంతమవుతుంది

ప్రతి మనసు
వేలవేల అనురాగాల్ని మీటుతుంది
సుస్వర రాగభరితమవుతుంది

రుతువూ మనసూ
కవలపిల్లల్లా
కలిసి శ్వాసిస్తూ
యీ ప్రపంచానికి
అందమైన జీవనాన్ని
బహూకరిస్తుంటాయ్ఁ

•ఫేస్‌బుక్

# నీలపుచొక్కా అబ్బాయి

నేత్రావతికి సాగరునికి నడుమ
వొక సిమెంట్ వంతెన
మమ్మల్ని మీ వారధులు ఆపలేవంటూ
వొక్క చిలిపి నవ్వుతో అడ్డకట్టని దాటేసి
నది నేత్రావతి కడలి అంచుని ముద్దాడే ప్రభాతాన
యీ మన్మథవత్సర కోకిల గానం విన్నాను
యీ వసంతానికి తొలిసారిగా ...

యిక
యీ వేసవి అంతా అదే తెలిసిన పాట
మరలమరల కొత్తగా తాజాగా అనుకొంటూ
బయలుదేరాను మన వూరికి

అప్పుడు చూసాను

కార్తిక పువ్వులపై నుంచి
చైత్ర పువ్వుల మీదకి తరలి వస్తున్న
తేనెటీగల సమూహంలోంచి
నడచి వస్తున్న ఆ నీలపుచొక్కా అబ్బాయిని

చలికాలపు రాత్రులలో పొదిగిపొదిగి
పుష్పిస్తున్న మల్లెతోట

# వలనొక్కటి నివ్వు

నీకు తెలుసా
వో నా సరికొత్త పాట

దిగులు
పొగమంచులా
కమ్ముకొంటుంటే

వెలిగీ వెలగని
మిణుగురుల కాంతిలా
పాలిపోయిన వెన్నెల్లా
చెప్పాలనుకొన్నవి
వెలవెలపోతూ

అసలు
యెందుకింత సంకోచం
నిన్ను సమీపించటానికి

వో నా సరికొత్త పాటా
సంశయాల
వూగిసలాటల్ని
వడపోసే
వలనొక్కటినివ్వు...

•ఫేస్‌బుక్



# పునరావృత దృశ్యాలు

మబ్బులు కమ్ముకొని
చుట్టూ దట్టంగా వర్షం కురుస్తున్న
వో సాయంత్రం
అలా మెల్లగా వో మగ పరిమళం
హృదయంలోకి చుట్టుకుంటుంది
వెన్నెలలో కదిలే నౌకలా నేను.

కమ్ముకొనే పొగమంచు
జైంట్ వీల్ యెక్కినట్టు
మొలుచుకొచ్చే కొత్త దేహం
చీకటిలో మిణుగురుల్లా యెగిరే కోర్కెలు



# రాత్రికి రాత్రి

రాత్రికి రాత్రి
మోహం వరద పొంగు మీద
స్వారి చేయించింది.

యిప్పుడిక యే వ్యధృతీ లేదు
మూసి వొక కన్నీటిచారిక

సాయంత్రపు సైధీల్లీం నుంచి
చీకటిలోకి కుంగిపోతున్నప్పుడు

తన దీనగాథ తనే
పాడుకుంటుంది ఖిల్లా

పచ్చి జ్ఞాపకాలని రాజేసుకొని
యిటుకబట్టిలా మండిపోతుంది

బాల్కనీ మూసేసి వెళ్ళిపోతాను
బాధగా

భాగమతి మువ్వలు
నాలోనే మోగుతుంటాయి.

• వార్త

# ప్రేమ ఆనవాలు

అతని బలిష్టమైన చేతుల్లో
ముందుకి వెనక్కి కదుల్తున్న తెడ్డు
తెరచాప రెపరెప నేపథ్య సంగీతం
కనుచూపు మేరంతా
నదీజలం ప్రవాహం
తెల్లని రెల్లుదుబ్బు విలాసం

అన్నీ యేకమైన ఆ సాయంకాలం
కమ్ముకొస్తున్న మోహమేఘాలు

చెప్పు చెప్పు
వొకటే

గుసగుస నిలువెల్లా

చెప్పాలా వద్దా
మనోభావాల రంగుల వాలులో
కళ్ల మిలమిలని
కనిపెట్టలేని చూపులకి

# తొలి కోయిల పాట

యిప్పుడే
యీ వసంతానికి
తొలి కోయిల పాట విన్నాను
రాగోత్సవం

అదే పాట
ప్రతి యేడాది
క్రమం తప్పకుండా
అదే ఆనందం
ప్రతిసారి
యీ రాగం విన్నప్పుడు
బెంగాల్ కేరళ ఒడియా
యెక్కడున్నా సరే
మనసు వొకేలా పులకిస్తుంది
చిన్నప్పటి నుంచి.

అప్పటికీ యిప్పటికీ
మనసు చెక్కుచెదరని బంధాల్లో
యిదొకటన్న మాట
ప్రాకృతికమైన పాట

• ఫేస్‌బుక్



# యవ్వనమెక్కడిది...

నువ్వు వికసించకుండా చైత్రానికి యవ్వనమెక్కడిది
నువ్వు స్వరాన్ని విప్పకుండా చైత్రానికి సురాగాలెక్కడివి

నువ్వు అవునన్నా కాదన్నా
యింకు బొట్టును అద్దుడు కాగితం లాక్కున్నట్టు
భలే లాక్కున్నావ్ నా సమయాన్ని

గడిచిన జీవితపు వెలుగు నీడలపై
తొలి కానుగపూల తేనెవానని పిచికారీ చేసి
మోహ కుతూహలపు పరాగాన్ని మనోచీర పోగుపోగునా
దోసిలి పట్టి చిలకరించింది నువ్వే

నువ్వు అవునన్నా కాదన్నా
నువ్వు నా లోలోపల శిశిరాత్మని చిగురింపచేసే
నవవసంతానివి...

• ఫేస్‌బుక్

# యిద్దరు

వాళ్ళిద్దరిని చూస్తుంటాను

వొక్కోసారి సమయాన్ని
మరచిపోయి
వొక్కోసారి సమయాన్ని
మరచిపోవడానికి

వారిద్దరూ

పూలవనమంతా
కలయ తిరుగుతోంటే
రెండు పసి తుమ్మెదల్లా
నీలినీలి కొలనులో
యీత కొడుతున్నప్పుడు
చురుగ్గా యెగిరే చేపపిల్లల్లా

వొకే బాలిక
రెండు జడల
యెర్ర రిబ్బన్ కుచ్చులా
అనుబంధమై
అనేక రంగుల మబ్బులు
పల్లవించే అనురాగ జల్లులై

# వాన కురిసిన రోజు

నీకు గుర్తుందా
వాన కురిసిన ఆ రోజు ?

పసుపచ్చని సూర్యరశ్మిగా మొదలైన
ఆ సాయంకాలం
వానగా మారింది.
సైకిల్ మీద నువ్వు
కొంచెం యెడంగా,
యెందుకోగానీ మన నీడలు మాత్రం
పెనవేసుకొని
మనతోనే కదుల్తు.
మొగులంతా మబ్బు కమ్మి
పగలేమో కుంగిపోయి యెడతెగకుండా వాన.

తడుపుకి దడిసి
తలదాచుకొందామని
దారి పక్కన పూరి గుడిసెకి మనం
యెల్లలు లేని వాన
వాన చుక్కలు కారుతోన్న చేతులతో
ముఖాలని తుడుచుకొంటూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nemalikalu+Puse+Kalam**

* * *